వుదయం


# యువత చదువు క్రీడలపై దృష్టి సారించి ఉజ్వలన భవిష్యత్ కు బాటలు వేసుకోవాలి

## జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



జయశంకర్ భూపాలపల్లి ఏప్రిల్ 11(వుదయం జిల్లా ప్రతినిధి): యువత చదువు, క్రీడలపై దృష్టి సారించి ఉజ్వలన భవిష్యత్ కు బాటలు వేసుకోవాలని, వ్యసనాలకు బానిసలై భవిష్యత్ నాశనం చేసుకోవద్దని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు.ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మాదకద్రవ్యాల నివారణపై అవగాహన కల్పించేందుకు శనివారం జిల్లా కేంద్రంలోని రాజీవ్ చౌక్ నుండి డా బిఆర్ అంబేడ్కర్ సర్కిల్ వరకు ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ డ్రగ్స్ సమస్య సమాజానికి పెద్ద ముప్పుగా మారిందని పేర్కొన్నారు. ముఖ్యంగా యువత డ్రగ్స్‌కు బానిసలై తమ భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. డ్రగ్స్ బానిసల కోసం ప్రభుత్వం ప్రత్యేక డీ–అడిక్షన్ సెంటర్లను ఏర్పాటు చేస్తున్నదని తెలిపారు. మన జిల్లాలో ప్రభుత్వ ఆసుపత్రిలో డీ–అడిక్షన్ సెంటర్ ఏర్పాటు చేయబడుతుందని వెల్లడించారు. ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న హెల్త్ వీక్‌లో ఆరో రోజు మాదకద్రవ్యాల నివారణపై ఈ ర్యాలీ నిర్వహించబడిందన్నారు. డ్రగ్స్ రవాణా, విక్రయం, వినియోగంపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుందని హెచ్చరించారు. చదువుకున్న యువత చెడు అలవాట్లకు లోనవకుండా తమ జీవితాలను సవ్యంగా మలుచుకోవాలని సూచించారు. ఎవరైనా డ్రగ్స్ వినియోగిస్తున్నట్లు తెలిసినా వెంటనే అధికారులకు సమాచారం ఇవ్వాలని కోరారు. సమాజంలో డ్రగ్స్ నివారణలో యువత పాత్ర అత్యంత కీలకమని తెలిపారు. ప్రభుత్వం డ్రగ్స్ నియంత్రణ కోసం ప్రత్యేకంగా "ఈగల్ టీం" ఏర్పాటు చేసిందని, ఎవరినీ ఉపేక్షించబోమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ మాట్లాడుతూ డ్రగ్స్ నివారణకు పోలీసు శాఖ ద్వారా గ్రామ గ్రామాన అవగాహన కార్యక్రమాలు పెద్ద ఎత్తున నిర్వహించడం జరుగుతుందని. జిల్లాలో గంజాయి రవాణా దారులు గంజాయి విక్రేతలపై కేసులు నమోదు చేయడం జరిగిందని అన్నారు. యువత డ్రగ్స్ పై అవగాహన లేకుండా సరదా కోసం తీసుకుంటూ కొద్దికొద్దిగా ఆ రొంపిలోకి దిగుతున్నారని వారికి అవగాహన వచ్చేసరికి జీవితాలు నాశనం చేసుకుంటున్నారని అన్నారు. జిల్లాలో డ్రగ్స్ నివారణకు పోలీస్ శాఖ తరపున పటిష్ట నిగా ఏర్పాటు చేయడం జరిగిందని ఎలాంటి సమాచారం ఉన్న ప్రజలు భాధ్యతగా పోలీసులకు అందజేయాలని ఎస్పీ స్పష్టం చేశారు. ప్రజల సహకారంతో డ్రగ్స్ రహిత సమాజం సాధ్యమవుతుందని అన్నారు.అనంతరం 2 కే రన్ లో విజేతలకు ప్రశంషా పత్రాలు అందచేశారు ఈ ర్యాలీలో మున్సిపల్ చైర్మన్ బుర్రా కొమురయ్య, వైస్ చైర్మన్ అంబాల శ్రీనివాస్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.మధుసూదన్, డ్రగ్ ఇన్స్పెక్టర్ పావని, కౌన్సిలర్లు, అధికారులు, విద్యార్థులు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గా దినేష్ ప్రమాణ స్వీకారం

*ప్రమాణ స్వీకార వేడుకల్లో పాల్గొని శుభాకాంక్షలు మంత్రి లక్ష్మణ్ కుమార్*
*ప్రభుత్వ విప్ వేములవాడ నియోజకవర్గ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్*
*జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్*
*జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గాజంగి నందయ్య*
*కోరుట్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు*

కోరుట్ల ఏప్రిల్ 11 (వుదయం ప్రతినిధి) జగిత్యాల పట్టణ సుమంగళి గార్డెన్లో శనివారం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గా శనివారం సంగనభట్ల దినేష్ ప్రమాణ స్వీకార కార్యక్రమం ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ జగిత్యాల నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ లతో కలిసి కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి జువ్వాడి నర్సింగరావు పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు అనంతరం జువ్వాడి నర్సింగరావు మాట్లాడుతూ దినేష్ నాయకత్వంలో జిల్లాలో గ్రంథాలయ వ్యవస్థ మరింత బలోపేతం బలోపేతం అవుతుందని ఆశాభవం వ్యక్తం చేశారు గ్రంథాలయాలు సమాజానికి జ్ఞాన నిలయాలుగా నిలవాలని విద్యార్థులు యువతకు అవసరమైన అన్ని సౌకర్యాలను అందుబాటులోకి తీసుకురావాలని అన్నారు ముఖ్యంగా ఆధునిక సాంకేతికతను వినియోగిస్తూ డిజిటల్ లైబ్రరీలు ఈ రిసోర్సులు ఏర్పాటు చేయాలని గ్రామీణ ప్రాంతాల్లో కూడా గ్రంథాలయాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న యువత కోసం ప్రత్యేక పుస్తకాలు మార్గదర్శక సదస్సులు ఏర్పాటు చేస్తూ వినూత్న కార్యక్రమాలతో జగిత్యాల జిల్లాను రాష్ట్రానికే ఆదర్శంగా నిలపాలని కోరారు ఈ కార్యక్రమంలో సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ జగిత్యాల జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు గాజంగి నందయ్య కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు వివిధ మండలాల కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు పలువు సర్పంచులు కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# కోరుట్ల ఆర్టిసి డిపోలో ఆత్మ జ్యోతి రావు పూలే జయంతి వేడుకలు...



కోరుట్ల ఏప్రిల్ 11 (వుదయం ప్రతినిధి) తేదీ 11 4 2026 శనివారం కోరుట్ల డిపో లో డిపో మేనేజర్ మనోహర్ ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిరావు పూలే 199 వ జయంతి వేడుకలను నిర్వహించారు ఈసందర్భంగా డిపో మేనేజర్ మనోహర్ మాట్లాడుతూ మహాత్మ జ్యోతిబాపూలే 11 ఏప్రిల్ 1827 సంవత్సరంలో జన్మించాడు మహారాష్ట్రకు చెందిన గొప్ప భారతీయ సంఘ సంస్కర్త రచయిత బహుజన విద్యావేత్త స్త్రీ విద్య కులరహిత సమాజం అణగారిన వర్గాల హక్కుల కోసం ఆయన అవిశ్రాంతంగా పోరాడారు భార్య సావిత్రీబాయి పూలేతో కలిసి భారతదేశంలోనే మొదటి బాలికల పాఠశాలను ప్రారంభించిన ఘనత ఆయనదని తెలిపారు ఇట్టి కార్యక్రమంలో అధిక సంఖ్యలో ఉద్యోగులు పాల్గొన్నారు

# రెండవ నిరుపేద మహిళ వివాహానికి అమ్మా చారిటబుల్ ట్రస్ట్ చేయూత...



మెట్ పల్లి ఏప్రిల్ 10 (వుదయం విలేఖరి) మెట్పల్లి మండలం మేడిపల్లి గ్రామంలో నివాసం ఉంటున్న బిచ్చులా అంకిత వివాహం నిర్చయం కాగా తండ్రిని కోల్పోయి పేదరికంతో బాధపడుతున్న బిచ్చులా అంకిత గురించి ఆ ఏరియా ప్రజలు అమ్మా చారిటబుల్ ట్రస్ట్ దృష్టికి తీసుకురాగా 120 మంది బోజనాలకు సరిపడా బియ్యం ఇతర వస్తువులతో పాటు పెళ్లి కూతురుకు పట్టు చీరని అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో అమ్మ చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు పుల్ల శ్రీనివాస్ గౌడ్ శ్రీగద్దె రత్నాకర్ తారి రాజశేఖర్ చాకలి శంకర్ తరి లింగం కుడిక్యాల సతీష్ గ్రామస్థులు పాల్గొన్నారు



# మడక ప్రతాప్ రెడ్డి కి ఘనంగా సన్మానం

మహాదేవపూర్ ఏప్రిల్ 11(వుదయం ప్రతినిధి): కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మడక ప్రతాప్ రెడ్డికి కాంగ్రెస్ పార్టీ నాయకులు శనివారం ఘనంగా సన్మానించారు మహాదేవపూర్ మండలం సూరారం గ్రామంలో ప్రతాప్ రెడ్డి నివాసంలో పలు పార్టీలకు చెందిన నాయకులతోపాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రతాప్ రెడ్డి కి ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత నాలుగు దశాబ్దాలుగా కాంగ్రెస్ పార్టీలో నిబద్ధతతో పార్టీ సిద్ధాంతాల ప్రకారం పార్టీకి అందించిన సేవలను కాంగ్రెస్ పార్టీ హై కమాండ్ గుర్తించి రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీను బాబు సహకారంతో కాంగ్రెస్ పార్టీ భూపాలపల్లి జిల్లా కార్యదర్శిగా ప్రతాప్ రెడ్డిని నియమించడంతో శుభాకాంక్షలు తెలుపుతూ హర్షం వ్యక్తం చేశారు అదే కాక ముందు భవిష్యత్తులో మరెన్నో పదవులు పొంది ప్రజలకు సేవ చేయాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మేకల శంకరమ్మ, కాలేశ్వర దేవస్థానం మాజీ డైరెక్టర్ చల్ల కృష్ణారెడ్డి, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు రమేష్ రెడ్డి, నాయకులు సముద్రాల తిరుపతి, తోపాటు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి శ్రీధర్ బాబు ను కలిసిన కాళేశ్వరం దేవస్థానం డైరెక్టర్లు



మహాదేవపూర్ ఏప్రిల్ 11 (వుదయం ప్రతినిధి): నూతనంగా నియామకమైన కాళేశ్వరం దేవస్థానం డైరెక్టర్‌లు శనివారం హైదరాబాద్ లో రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు ను మర్యాదపూర్వకంగా కలిసి తమకు కాళేశ్వర దేవస్థానం డైరెక్టర్లుగా నియమించినందుకు మంత్రి కు ధన్యవాదాలు తెలుపుతూ సన్మానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమపై ఉంచిన నమ్మకానికి తగిన విధంగా కాళేశ్వరం దేవస్థాన అభివృద్ధి కోసం కృషి చేస్తామని, భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తూ ఆలయ ప్రతిష్ఠను మరింత పెంచేందుకు శ్రమిస్తామని పేర్కొన్నారు.అదేక్రమంలో మంత్రి శ్రీధర్ బాబు వారికి శుభాకాంక్షలు తెలియజేసి, తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ భక్తుల విశ్వాసాన్ని నిలబెట్టాలని సూచించారు. ప్రభుత్వం తరఫున పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు ఇచ్చినట్టు డైరెక్టర్లు తెలిపారు, ఈ కార్యక్రమంలో కాళేశ్వరం దేవస్థానం డైరెక్టర్లు మంచినీళ్ల దుర్గయ్య,దొడ్ల అశోక్, కుంభం పద్మ, అడ్డూరి శ్రీధర్ రావు, బీసుల నరసయ్య, గంధసిరి సత్యనారాయణ, సుంకరి సీతారాం, ఏ మోహన్ శర్మ, జే,సీతారాం, కే సత్తయ్య,లు ఉన్నారు.

# కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఆకుతోట సుధాకర్ సన్మానం



మహాదేవపూర్ ఏప్రిల్ 11 (వుదయం ప్రతినిధి): మహాదేవపూర్ మండలకేంద్రంలో సీనియర్ కాంగ్రెస్ నాయకుడు కట్కం అశోక్ స్వగృహంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా నూతనంగా నియమితులైన ఆకుతోట సుధాకర్ ను కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుల ఆధ్వర్యంలో శనివారం శాలువాలతో ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మహాదేవపూర్ గ్రామానికి చెందిన సుధాకర్ కు జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా నియమించిన సందర్భంగా ఐటి శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబుకు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీనుబాబు కు ధన్యవాదాలు తెలిపారు. అదేకకా సుధాకర్ నియామకంపై శుభాకాంక్షలు తెలుపుతూ హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కోట రాజబాబు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కట్కం అశోక్, జిల్లా కాంగ్రెస్ నాయకులు మాజీ సిసి బ్యాంకు చైర్మన్ చల్లా తిరుపతి,నాయకులు శివరాజు, గుడాల శ్రీనివాస్, తోపాటు తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ జయంతి ఉత్సవాల పోస్టర్ ఆవిష్కరణ



కరీంనగర్ ఏప్రిల్ 11 (వుదయం ప్రతినిధి) కరీంనగర్ కలెక్టరేట్ ఆడిటోరియంలో ఈనెల 14న నిర్వహించే అంబేద్కర్ జయంతి ఉత్సవాలకు సంబంధించిన పోస్టర్ ను కలెక్టర్ చిత్ర మిశ్రా.. చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, నగర మేయర్ శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ సునీల్ రావు, చైర్మన్ కోమటి రెడ్డి నరేందర్ రెడ్డి, అల్ఫోర్స్ విద్యా సంస్థల చైర్మన్ నరేందర్ రెడ్డి, వివిధ సంఘాల నాయకులతో కలిసి ఆవిష్కరించారు.

ఈ కార్యక్రమం లో అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీ సభాధ్యక్షులు ఎలుక ఆంజనేయులు ,కార్యనిర్వాహక అధ్యక్షులు సుద్దాల లక్ష్మణ్, కాడే శంకర్, దామెర సత్యం, బోలుమల్ల సదానందం, ఈసరి రవికిరణ్, గంటల రేణుక, కొండ్రా స్వరూప, గోసికి అజయ్, గజ్జల ఆనందరావు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్మీడియట్ ఫలితాలు మీసేవ ద్వారా మొబైల్‌లో అందుబాటులోకి రానున్నాయి

*తెలంగాణ వాట్సాప్ మీసేవ 580కి పైగా విభిన్న సేవలను అందిస్తోంది...*
*తెలంగాణ మీసేవ సమాచార సాంకేతిక విప్లవంలో అగ్రగామిగా నిలుస్తోంది..*

జగిత్యాల ఏప్రిల్ 11 (వుదయం ప్రతినిధి) తెలంగాణ రాష్ట్ర ఐటీఈ అండ్ సీ శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు దార్శనిక నాయకత్వంలో 18 నవంబర్ 2025 న ప్రారంభించబడిన తెలంగాణ మీసేవ వాట్సాప్/చాట్ బాట్ ప్లాట్ ఫామ్ రాష్ట్రంలో అత్యంత వేగంగా ఆదరణ పొందిన డిజిటల్ ప్రజా సేవా ఛానెల్లలో ఒకటిగా నిలుస్తూ 580కి పైగా ప్రభుత్వ సేవలకు వేగంగా విస్తరించింది పౌరులు వాట్సాప్ లో 8096958096 నంబర్‌కు మెసేజ్ పంపడం ద్వారా అన్ని సేవలను పొందవచ్చు తన తాజా విస్తరణలో భాగంగా తెలంగాణ బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ (టిజిబిఐఈ) విద్యార్థులు 12 ఏప్రిల్ 2026 నుండి తమ బోర్డ్ పరీక్షల ఫలితాలను నేరుగా వాట్సాప్ ద్వారా డౌన్‌లోడ్ చేసుకోవచ్చు దీనికి పోర్టల్ లాగిన్ గానీ సర్వీస్ సెంటర్ సందర్శన గానీ అవసరం లేదన్నారు ఈ ప్లాట్ ఫామ్ ఇంతకుముందు రాష్ట్ర వ్యాప్తంగా లక్షలాది మంది విద్యార్థులకు ఇంటర్మీడియట్ ఎస్ ఎస్ సి హాల్ టిక్కెట్లను ఉచితంగా తక్షణమే పొందేందుకు వీలు కల్పించింది వాట్సాప్ లో మీ బై ఫలితాన్ని డౌన్.లోడ్ చేసుకునే విధానం 8096958096 నంబర్‌ను మీ కాంటాక్ట్స్‌లో మీ సేవా తెలంగాణ అని సేవ్ చేసుకోండి వాట్సాప్ ఓపెన్ చేసి మీసేవ చాట్ బాట్ ను ప్రారంభించడానికి హై అని పంపండి బై ఎగ్జామ్ రిజల్ట్ అని టైప్ చేసి ఓపెన్ సర్వీస్ పై ట్యాప్ చేయండి.మీ రోల్ నంబర్ ను నమోదు చేసి సంవత్సరం (1వ / 2వ) స్ట్రీమ్ (జనరల్ / వొకేషనల్) ఎంచుకోండి సబ్మిట్ చేయండి మీ ఫలితం తక్షణమే వాట్సాప్‌లో పంపబడుతుంది "మీసేవ వాట్సాప్ కేవలం ఒక సౌకర్యం మాత్రమే కాదు --- ఇది పౌరులు ప్రతిరోజూ ఉపయోగించే వేదికపైకి పరిపాలనను చేరవేయడం అని తెలంగాణ ప్రభుత్వ ఐటీఈ అండ్ సీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు

# ఇక ఇంటి వద్దే ఎఫ్ఐఆర్ నమోదు

## : జిల్లా ఎస్పీ శ్రీమతి స్నేహ మెహ్రా.



వికారాబాద్ ఏప్రిల్ 11(వుదయం జిల్లా ప్రతినిధి):ప్రజలకు మరింత సౌలభ్యం కల్పించేందుకు తెలంగాణ పోలీసులు "ఇంటి వద్దే ఎఫ్ఐఆర్ నమోదు" విధానాన్ని అమలు చేస్తున్నట్లు జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా, తెలిపారు. ఈ విధానం ద్వారా బాధితులు పోలీస్ స్టేషన్‌కు రావాల్సిన అవసరం లేకుండా, ఫోన్ ద్వారా సమాచారం అందించిన వెంటనే పోలీసులు బాధితుల నివాసానికి లేదా వారికి అనుకూలమైన ప్రదేశానికి వెళ్లి ఫిర్యాదును స్వీకరిస్తారని జిల్లా ఎస్పీ తెలిపారు.ఫిర్యాదు రాయలేని పరిస్థితుల్లో పోలీసులే బాధితుడి వాంగ్మూలాన్ని వారి భాషలో నమోదు చేసి, చదివి వినిపించి సంతకం తీసుకొని అక్కడికక్కడే ఎఫ్ఐఆర్ నమోదు చేసి, ప్రతిని అందజేస్తారని ఎస్పీ తెలియజేశారు.ప్రత్యేకంగా మహిళలు, పిల్లలు మరియు బలహీన వర్గాల వారికి ఈ విధానం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఎస్పీ అన్నారు.లైంగిక నేరాలు, హత్యాయత్నం, గాయపరిచే ఘటనలు, దొంగతనం, దోపిడీ, చోరీ వంటి ఆస్తి సంబంధిత నేరాలు, పోక్సో కేసులు, ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ కేసులు, బాల్య వివాహ నిరోధక చట్టాలకు సంబంధించిన కేసుల్లో ఈ సదుపాయం అందుబాటులో ఉంటుందని ఎస్పీ వెల్లడించారు.

మహిళలు, పిల్లల కేసుల్లో మహిళా పోలీసు అధికారిని తప్పనిసరిగా పంపిస్తారని,అవసరమైతే ప్రత్యేక అధికారి, ఉపాధ్యాయుల సమక్షంలో వాంగ్మూలం నమోదు చేస్తారని ఎస్పీ తెలిపారు. పోలీసులు సంఘటన స్థలాన్ని రక్షించి, సాక్ష్యాలను సేకరించే చర్యలు వెంటనే ప్రారంభిస్తారని ఎస్పీ తెలిపారు.ఈ విధానం వల్ల ఫిర్యాదు నమోదు ప్రక్రియ వేగవంతమవుతుందని,ఆలస్యం తగ్గుతుందని, అలాగే బాధితులు పోలీస్ స్టేషన్‌కు వెళ్లే ఇబ్బంది సైతం లేకుంటుందని ఎస్పీ తెలిపారు.జిల్లా ప్రజలు ఈ సదుపాయాన్ని వినియోగించుకొని నేరాలను నిర్భయంగా ఫిర్యాదు చేయాలని జిల్లా ఎస్పీ కోరారు. జిల్లా పోలీసులు ప్రజల భద్రతకు నిరంతరం కట్టుబడి పనిచేస్తున్నారని ఎస్పీ తెలిపారు.

# పీడీఎఫ్ బియ్యం అక్రమ రవాణా



**పిడిఎఫ్ బియ్యం తరలిస్తున్న బండ్లను వదిలేస్తున్నారు మిగతా బండ్లను పోటోలు తీస్తున్నారు. గుర్తున్న వాహనాలకు నో చలన, సారు నమస్కారం వీరికి నో చలన, చరవణిలోనే పోటోలు తీస్తున్నారు.**

నారాయణఖేడ్ ఏప్రిల్ 11(వుదయం) నారాయణఖేడ్ నియోజక వర్గంలోని మానూర్ మండలం పుల్కుర్తి వద్ద నేషనల్ హైవే పై వెళుతున్న పిడిఎఫ్ బియ్యం ద్విచక్ర వాహనాలు అతి లోడుతో వెళుతున్న అటు వైపు చూడకుండా కనుసైగతో వదిలేస్తున్న సన్నివేశం శనివారం చోటుచేసుకుంది, మానూర్ మండల పోలీసులు చలన్ల కోసం రోజు రోడ్డు పై ఉండి, వాహనాలకు సంబంధించిన పత్రాలు కానీ, త్రిబుల్ డ్రైవ్,ఎల్మెట్ లేనివారికి, అతి లోడు తో వెళుతున్న వాహనాలకు గాని చలనలు వేయాలనే ఆదేశాలతో చలనాలు వేస్తుంటారు, కానీ ఇక్కడ బిన్నంగా కనిపించింది, నమస్కారం కొట్టితే నో చలన, వారికి గుర్తు ఉంటే నో చలన కొట్టడం లేదు, సామాన్య ప్రజలకు చలనాలు వేస్తున్నారు. ఇదేమిటి అంటే ఆది అంతే, మీకు పని లేదా అని అక్కడ ఉన్న కానిస్టేబుల్ సమాధానం ఇస్తున్నారు. అందరికి ఒకలనే చూడాలని పాలు వాహన ధరలు అంటున్నారు.

# భక్తి శ్రద్ధలతో శ్రీశనేశ్వర స్వామికి తిలతైల అభిషేక పూజలు



నాగర్ కర్నూల్ ఏప్రిల్ 11(వుదయం ప్రతినిధి)
శ్రీ పరాభవ నామ సంవత్సరం చైత్రమాసం మాసం కృష్ణ పక్షం నవమి శనివారం నాడు బీజినేపల్లి మండలం పరిధిలోని నంది వడ్డేమాన్ గ్రామంలో గల శ్రీశనేశ్వర స్వామికి భక్తులచే శని గ్రహదోష నివారణకు స్వామివారికి తిలతైలా అభిషేకలు భక్తితో వేదమంత్రచరణల మధ్య జరిగాయి. శ్రీసార్థాసప్త జేష్టమాత సమేత శనేశ్వర స్వామికి శనివారం నాడు ప్రత్యేకంగా తిలతైల అభిషేకాల పూజలు నిర్వహించారు.ఆలయ ప్రధాన అర్చకులు డాక్టర్ గవ్వమఠం విశ్వనాథ శాస్త్రి మాట్లాడుతూ ఈ మాసంలో స్వామివారిని కొలిచిన అత్యధిక సంతృప్తి పొంది విశేష ఫలితాన్ని భక్తులకు ఇస్తారని ఆయన అన్నారు.ప్రతి ఒక్కరు జన్మ రిత్యా,గోచార రీత్యా శనిగ్రహ దోష నివారణకు స్వామివారిని శక్తివేరకు పూజించాలని అన్నారు. ఈ ఆలయంలో గోన బుద్ధారెడ్డి కాలంనాటి బ్రహ్మసూత్రం గల పరమశివునికి భక్తులచే రుద్రాభిషేక పూజలు, అర్చనలు,దీపారాధన నందీశ్వర స్వామి వారికి ప్రత్యేక అర్చనపూజలు భక్తులచేనిర్వహించారు. అనంతరం భక్తులకు వేద ఆశీర్వచనం తీర్థ ప్రసాదాల వంపిణీ చేశారు. ఈకార్యక్రమం లో ఆలయ ఆలయ చైర్మన్ వెల్దండ గోపాల్ రావు, గ్రామ సర్పంచ్ టి.సుగుణమ్మ,కమిటీ సభ్యులు కెంచె రాజేష్, ప్రభాకరచారి,పుల్లయ్య, అడ్వకేట్ వీర శేఖర్ చారి, శ్రీకాంత్ రెడ్డి,ఆలయ అర్చకులు శాంతి కుమార్, ఉమమహేశ్వర్,సిబ్బంది గోపాల్ రెడ్డి భక్తులు, మహిళలు పాల్గొన్నారు.

# మహాత్మ జ్యోతిరావు పూలే ఆశయాలు సదా ఆచరణీయం

### పూలే కు ఘన నివాళులు అర్పించిన ఎమ్మెల్యే జిఎంఆర్



పటాన్చెరు ( వుదయం)
మహాత్మ జ్యోతిరావు పూలే గొప్ప సంఘ సంస్కర్తని, ఆయన యొక్క ఆలోచనలు, ఆశయాలను ప్రతి ఒక్కరు కొనసాగించాల్సిన అవసరం ఎంతైనా ఉందని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు.
మహాత్మ జ్యోతిరావు పూలే 199వ జయంతిని పురస్కరించుకుని పటాన్చెరు పట్టణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పూలే చిత్ర పటానికి ఎమ్మెల్యే జిఎంఆర్ పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ.. సమాజంలో అట్టడుగు వర్గాల వారిని చైతన్య పరచడంలో పాటు వెనుకబడిన వర్గాల బాలికల కోసం పాఠశాలను ఏర్పాటు చేసి విద్యను ప్రోత్సహించిన మహోన్నత వ్యక్తి పూలే అని కొనియాడారు. మహనీయుల స్ఫూర్తిని భవిష్యత్ తరాలకు అందించాలన్న సమున్నత లక్ష్యంతో నియోజకవర్గ వ్యాప్తంగా మహనీయుల విగ్రహాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ శివానందం, మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్, మాజీ కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, సీనియర్ నాయకులు రుద్రారం శంకర్, వెంకటేష్, శ్రీరాములు, చంద్రశేఖర్, వివిధ దళిత సంఘాల ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# పూలే ఆశయాలు సమాజానికి మార్గదర్శకం

### : ఎమ్మెల్యే చింత ప్రభాకర్

సంగారెడ్డి వుదయం
మహనీయ సామాజిక సంస్కర్త మహాత్మా జ్యోతిరావు పూలే జయంతిని సంగారెడ్డి జిల్లా కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం పక్కన ఉన్న పూలే విగ్రహానికి ఎమ్మెల్యే చింత ప్రభాకర్, జిల్లా కలెక్టర్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎమ్మెల్యే చింత ప్రభాకర్ మాట్లాడుతూ, మహాత్మా జ్యోతిరావు పూలే సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతికి చేసిన సేవలు అమోఘమని అన్నారు. మహిళా విద్య, సమాన హక్కుల కోసం ఆయన చేసిన పోరాటం దేశానికి మార్గదర్శకమని పేర్కొన్నారు.అలాగే, ప్రతి ఒక్కరూ పూలే ఆశయాలను ఆచరిస్తూ సమాజంలో సమానత్వం సాధించేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో మాజీ సీడీసీ చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి, పట్టణ అధ్యక్షుడు ఆర్ వెంకటేశ్వర్లు, కార్యదర్శి నర్సింలు, డాక్టర్ శ్రీహరి, కౌన్సిలర్లు లాడే మల్లేశం మనీలా, నవీన్, జలేందర్, కొత్తపల్లి శ్రీకాంత్, శ్రవణ్ రెడ్డి, అజీమ్, చింటూ, దిలీప్, ప్రదీప్, అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

# సంతానం, సంపాదన కాదు సమాజమే ముఖ్యమని సమాజం కోసం కృషి చేసిన మహనీయుడు మహాత్మా జ్యోతి రావు పూలే-

### .– టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి

### –మహిళల విద్య కోసం కృషి చేసిన మహనీయుడు జ్యోతి రావు పూలే, ఆయన ఆదర్శాలను అందరూ పాటించాలి – కలెక్టర్ ప్రావీణ్య.

సంగారెడ్డి వుదయం
మహాత్మా జ్యోతి రావు పూలే జయంతి వేడుకలు సంగారెడ్డి లో ఘనంగా జరిగాయి. సంగారెడ్డి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం పక్కన ఉన్న జ్యోతి రావు పూలే విగ్రహానికి టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి, కలెక్టర్ ప్రావీణ్య లు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.

అనంతరం సంగారెడ్డి కొత్త బస్టాండ్ సమీపంలో బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహాత్మ జ్యోతి రావు పూలే జయంతి వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్మలా జగ్గారెడ్డి మాట్లాడుతూ సంతానం, సంపాదన ముఖ్యం కాదు సమాజమే తనకు ముఖ్యమని మహనీయుడు జ్యోతి రావు పూలే ఈ సమాజం లోని సామాజిక రుగ్మతలకు వ్యతిరేకంగా పోరాటం చేశారన్నారు. ఈరోజు మహిళలు అన్ని రంగాల్లో దూసుకెళ్తున్నరంటే అందుకు మహాత్మా జ్యోతి రావు పూలే చేసిన కృషే కారణమని, మహిళ ల విద్య కోసం ఆయన ఎంతగానో కృషి చేశారని ఆయన ఆశయాలను మనం అందరం ముందుకు తీసుకుపోవాలని పిలుపునిచ్చారు.కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ మహిళా విద్య కోసం మహాత్మా జ్యోతి రావు పూలే చేసిన కృషి ని ఈ సమాజం మరువదన్నారు. వింతతు పునర్వివాహాలు ప్రోత్సహించి ఆనాటి సాంఘిక దురాచారాల కు వ్యతిరేకంగా పోరాడాడన్నారు. స్వయంగా తన భార్యకు విద్యను అభ్యసించడం తో పాటు మహిళ ల కోసం ప్రత్యేక విద్యాలయం ఏర్పాటు చేసి అందరికీ ఆదర్శంగా నిలిచారన్నారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి మున్సిపల్ చైర్ పర్సన్ కూన వనితా సంతోష్, సదాశివపేట మున్సిపల్ చైర్ పర్సన్ మునిపల్లె అంజమ్మ సత్యనారాయణ, డిఆర్వో పాండు తదితరులు పాల్గొన్నారు.

# నత్తనడకన జాతీయ రహదారి పనులు...

### దుర్గంధంలో ప్రయాణికుల ఇబ్బందులు.
### నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్న నేషనల్ హైవే అధికారులు.





సంగారెడ్డివుదయం.
సంగారెడ్డి మున్సిపాలిటీ పరిధిలోని పోతిరెడ్డిపల్లి జాతీయ రహదారిపై నెలల తరబడి మురుగునీరు నిల్వ ఉండటం స్థానికంగా తీవ్ర సమస్యగా మారింది. రహదారి పక్కన పారాల్సిన మురుగు నీరు రోడ్డుమీదకే రావడంతో పరిసర ప్రాంతమంతా దుర్గంధంతో నిండిపోయింది.
దీంతో ఆ మార్గంలో ప్రయాణించే వాహనదారులు, బాటసారులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. ముఖ్యంగా వేడి కాలంలో దుర్వాసన మరింత ఎక్కువగా ఉండటంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. రహదారి అభివృద్ధి పనులు కూడా నత్తనడకన సాగుతుండటంతో సమస్య మరింత తీవ్రమైంది. ఈ సమస్యపై పలుమార్లు సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోలేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. జాతీయ రహదారి అధికారులు, మున్సిపల్ సిబ్బంది నిర్లక్ష్య వైఖరి కారణంగా ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారు మండిపడుతున్నారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు, నేషనల్ హైవే అధికారులు వెంటనే స్పందించి మురుగునీటి సమస్యను పరిష్కరించడంతో పాటు రహదారి పనులను వేగవంతం చేయాలని స్థానికులు కోరుతున్నారు.

# పటాన్ చెరులో భూమి ఆక్రమణ లేదు

### జాతీయ రహదారి విస్తరణలో భాగమే తొలగింపు: స్పష్టం చేసిన అధికారులు.

పటాన్ చెరు, ఏప్రిల్ 11:వు దయం.
పటాన్ చెరు మండల పరిధిలోని పాత జెడ్పీహెచ్ఎస్ బాలుర పాఠశాల భూమి ఆక్రమణ జరుగుతోందని వచ్చిన వార్తలను అధికారులు ఖండించారు. ఈ అంశంపై నిర్వహించిన స్థల పరిశీలనలో, సంబంధిత భూమి జాతీయ రహదారి సంఖ్య 65 విస్తరణ పనుల పరిధిలోకి వస్తుందని తేలిందన్నారు.
రహదారి విస్తరణలో భాగంగా మోదిత పరిమితుల మేరకు పాఠశాల ప్రాంగణ గోడను తొలగించినట్లు తెలిపారు. గోడ తొలగింపు సమయంలో శిథిలావస్థలో ఉన్న పాత భవనం కూలిపోయిందని, ఇది ఆక్రమణ చర్య కాదని స్పష్టం చేశారు.తొలగించిన ప్రదేశంలో భద్రతా కంచె ఏర్పాటు చేయడంతో పాటు, భూమి ప్రభుత్వ ఆస్తి అని బోర్డులు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. భవిష్యత్తులో ఎటువంటి అనధికార ఆక్రమణలు జరగకుండా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

# బీసీ జేఏసీ పేరుతో వస్సులకు పాల్పడితే పోలీసు కేసులు పెట్టండి



కోహీర్ ఏప్రిల్ 11(వుదయం ప్రతినిధి) టీఆర్పీ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జ్యోతి పండాల్‌లి జహీరాబాద్ నియోజకవర్గం, లోని మండలాల్లో నీతి నిజాయితీగా పని చేసుకోవడం మానేసి, కొంత మంది వ్యక్తులు సంఘాలని ఏర్పాటు చేసుకొని నియోజకవర్గం లో ప్రజలను , కంపెనీలను అధికారులను బెదిరిస్తూ వసూళ్లకు పాల్పడుతున్నారు. వివిధ పార్టీల నుండి నాయకులు కలిసి బీసీ జేఏసీ పేరుతో సంఘాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. కానీ వీళ్లు బీసీ ల కోసం చేసింది ఏమి లేదు కేవలం ఇలా సంఘాలను పెట్టుకొని వసూళ్లు చేయడం తప్పా, ప్రజలు ఇలాంటి సంఘాలని నమ్మి మోసపోవద్దు అని ఆమె సూచించారు అన్ని సంఘాలకు లీగల్ గా గుర్తింపు ఉండదు
ఈ సంఘం లో పని చేస్తున్న కొంత మంది నాయకులు నియోజకవర్గం లో వసూళ్లకు, సెటిల్మెంట్లకు పాల్పడుతున్నారు అని తమ దృష్టికి వచ్చిందన్నారు అ ఇతర పార్టీ ల నుండి వచ్చి సంఘం లో పని చేస్తున్న వ్యక్తికి సెటిల్మెంట్లు చేయకూడదు అని వార్నింగ్ ఇవ్వడం జరిగిందన్నారు సంఘాల తో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఒక వేళ బెదిరింపులకు పాల్పడితే పోలీసు వారిని ఆశ్రయించి వారి పైన కంప్లైంట్ ఇవ్వండి. అన్నారు
, బీసీ ల కోసం మేమే పని చేస్తున్నాము అని వారి మనుగడను కాపాడుకోవడం కోసం పార్టీ ల నుండి గాని లేదా ఇంకా వేరే వాళ్ళు స్వచ్ఛందంగా బీసీ ల కోసం పని చేస్తుంటే వారిపై ఈ సంఘం లో పని చేస్తున్న నాయకులు బట్ట కాల్చి మీద వేయడానికి ప్రయత్నిస్తున్నారు అని కూడా నా దృష్టికి వచ్చిందన్నారు ఎన్నో దాడులని అదిగమించి బీసీ ల కోసం పోరాడుతున్నా ఒకే ఒక్క నాయకుడు తీన్మార్ మల్లన్న మా టీఆర్పీ పార్టీ మాత్రమే అని ఈ సందర్భంగా తెలియజేసారు
ఇలాంటి సంఘాలని పెట్టుకొని బీసీల కోసం నీతిగా నిజాయితీగా పోరాడుతున్న మా లాంటి వాళ్ళ పేరు చెడగొట్టదన్నారు

# ఘనంగా మహాత్మా జ్యోతిరావు పూలే




గద్వాల ఏప్రిల్ 11 (వుదయం ప్రతినిధి)
సామాజిక విప్లవకారుడు, సమానత్వానికి ప్రతీకగా నిలిచిన మహాత్మా జ్యోతి రావు పూలే జయంతి సందర్భంగా ఈరోజు జిల్లా పోలీస్ కార్యాలయం నందు ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన అదనపు ఎస్పీ శంకర పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, సమాజంలో కుల, వర్గ, లింగ అసమానతలను నిర్మూలించేందుకు పూలే చేసిన పోరాటం అపూర్వమని కొనియాడారు. మహిళా విద్యకు పునాది వేసిన మహోన్నత నాయకుడిగా, అణగారిన వర్గాల హక్కుల కోసం తన జీవితాన్ని అంకితం చేసిన మహానుభావుడిగా ఆయనను స్మరించుకున్నారు. పూలే ఆలోచనలు నేటి సమాజానికి మార్గదర్శకాలు కావాలని, ముఖ్యంగా యువత ఆయన స్ఫూర్తిని గ్రహించి సమానత్వం, న్యాయం, విద్యా ప్రాముఖ్యతలను జీవితంలో ఆచరించాలని ఆయన పిలుపునిచ్చారు. సమాజ అభ్యున్నతికి ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను గుర్తించి, వివక్షలకు తావులేని సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొని మహాత్మా పూలే సేవలను స్మరించుకుంటూ ఆయన చూపిన మార్గంలో నడవాలని సంకల్పించారు.

# ఘనంగా మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు

### జ్యోతిరావు పూలే గారి విగ్రహాం ఏర్పాటు చేయాలి



జహీరాబాద్ ఏప్రిల్ 11(వుదయం ప్రతినిధి) ఎస్సి కార్పొరేషన్ మాజీ చేర్మెన్ వై.నరోత్తం.
మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా శనివారం రోజున ఎస్సి కార్పొరేషన్ మాజీ చేర్మెన్ వై.నరోత్తం ఆద్వర్యంలో జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా జయంతి వేడుకలను జరుపుకోన్నారు ,ఈ కార్యక్రమంలో వై.నరోత్తం మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి మహిళాసాదికారతకు నిరంతరం కృషి చేసిన గొప్ప సంఘ సంస్కర్త మహాత్మా జ్యోతిరావు పూలే గారని అజ్ఞానపు చీకట్లను తొలిగించి జ్ఞాన జ్యోతిని వెలిగించిన మహానియుడు దళితుల మహిళల హక్కు కోసం వారు
చేసిన కృషి యుగయుగాల వరకు గుర్తుండి పోతుంది అని అన్నారు,జహీరాబాద్ పట్టణంలో జ్యోతిరావు పూలే విగ్రహాం ఏర్పాటు చేయాలని ఎన్నో సంవత్సరాల నుండి కోరుతున్న ఇప్పటి వరకు ఏర్పాటు చేయకపోవడం విడ్డురం గ ఉందన్నారు అలాంటి మహానియుల విగ్రాహాల ఏర్పాటు ఎంతో అవసరం బావితరాలకు ఆఫదర్శ ప్రాయులు కావున ప్రభుత్వం వెంటనే జ్యోతిరావు పూలే గారి విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని ప్రభుత్వనికి డిమాండ్ చేసారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ స్వామిదాస్,నాయకులు శివకుమార్,యస్.గోపాల్,జి.మల్లేశం,చెంగల్ జైపాల్, పెంటన్న,ప్రేమ్ కుమార్,విరా స్వామి,గఫార్,పవన్ రాథోడ్, మేఘనాథ్,తదితరులు పాల్గొన్నారు

# బాలికల విద్యకు ప్రాధాన్యత ఇచ్చిన తొలి సామాజిక సంస్కర్త జ్యోతి బా పూలే

### జిల్లా కలెక్టర్ దీపక్ తివారి.




వికారాబాద్ ఏప్రిల్ 11 (వుదయం ప్రతినిధి)
బాలికల విద్యకు ప్రాధాన్యత ఇచ్చిన తొలి సామాజిక సంస్కర్తల్లో జ్యోతి బా పూలే ఒకరని జిల్లా కలెక్టర్ దీపక్ తివారి జ్యోతి బా పూలే సేవలను కొనియాడారు.
మహాత్మ జ్యోతి బా పూలె 200 వ జయంతి పురస్కరించుకొని
శనివారం కలెక్టరెట్ కార్యాలయ సమావేశం హాలు నందు వెనుకబడిన తరగతుల శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జయంతి వేడుకల్లో కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.
ఈ సందర్భంగా కలెక్టర్



మట్లాడుతూ సామాజిక అసమానతలను రూపు మాపెందుకై,కులవ్యవస్థకు వ్యతి రేకంగా పోరాటం చేసిన గొప్ప సామాజిక సంస్కర్త పూలే అని కలెక్టర్ కొనియాడారు. అదేవిధంగా బాలికల విద్యకు ప్రాధాన్యత ఇచ్చిన తొలి సామాజిక సంస్కర్తల్లో ఒకరని, విద్యా విస్తరణకు పూలే చేసిన సేవలు చిరస్మరణీయమని కలక్టర్ ప్రశంసించారు.
పూలే ఆశయాలను ప్రతి ఒక్కరూ అనుసరించి సమాజ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు.
ఈ కార్యక్రమం లో జిల్లా అదనపు కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్,బి సి వెల్ఫేర్ అధికారి మాధవరెడ్డి, ఎస్సి వెల్ఫేర్ అధికారి జయపాల్ రెడ్డి, రవికుమార్, హాస్టల్ వెల్ఫేర్ అధికారులు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ముదిరాజ్ ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు



గద్వాల ఏప్రిల్ 11 (వుదయం ప్రతినిధి)
శనివారం రోజు మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా ప్రాంతంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముదిరాజ్ మహాసభ గౌరవ అధ్యక్షులు రాలంపాడు నరసింహులు ముఖ్య అతిథి గా హాజరై పూలే విగ్రహానికి పూలమాలలు అర్పించి నివాళులు అర్పించారు ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ మహాత్మ జ్యోతిరావు పూలే సామాజిక సమానత్వం, విద్యా ప్రాధాన్యం కోసం చేసిన కృషి స్మరణీయమని తెలిపారు. సమాజంలో వెనుకబడిన వర్గాల అభివృద్ధికి ఆయన చేసిన సేవలు తరతరాలకు ఆదర్శంగా నిలుస్తాయని పేర్కొన్నారు ఈ కార్యక్రమం లో కొండపల్లి సొసైటీ అధ్యక్షుడు రంగన్న, ప్రముఖ సామాజిక సేవకుడు టీజీ రాజు పాల్గొని పూలే ఆశయాలను కొనసాగించా ల్సిన అవసరాన్ని నొక్కిచెప్పారు స్థానిక ప్రజలు, యువకులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# సిద్దిపేటలో మత్తు పదార్థాల విముక్తి చికిత్స కేంద్రం ప్రారంభం

- యువతను మద్యం, మాదకద్రవ్యాల వ్యసనాల నుండి బయటపడేయడమే లక్ష్యం
- గ్రామస్థాయిలో విస్తృత ప్రచారం చేయాలనీ అధికారులకు సూచన
- సిద్దిపేట పోలీస్ కమిషనర్ రష్మీ పెరుమాళ్




సిద్దిపేట ఏప్రిల్ 11 (వుదయం ప్రతినిధి)

యువతను మద్యం, మాదకద్రవ్యాల వ్యసనాల నుండి బయటపడేయడమే లక్ష్యమని సిద్దిపేట పోలీస్ కమిషనర్ రష్మీ పెరుమాళ్ అన్నారు. సిద్దిపేట ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో 10 పడకల 'మత్తు పదార్థాల విముక్తి చికిత్స కేంద్రం' డీ–అడిక్షన్ కౌన్సెలింగ్ సెంటర్ ను శనివారం సీపీ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువతను మద్యం, మాదకద్రవ్యాల వ్యసనాల నుండి బయటపడేసి, వారిని తిరిగి సాధారణ జీవితంలోకి తీసుకురావడమే ఈ కేంద్రం ప్రధాన లక్ష్యమని కమిషనర్ తెలిపారు. ప్రస్తుతం సమాజంలో పెరుగుతున్న వ్యసనాల పట్ల ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కేంద్రం ద్వారా వ్యసనపరులకు అవసరమైన వైద్య చికిత్సతో పాటు నిపుణులైన కౌన్సెలర్ల ద్వారా మానసిక స్థైర్యాన్ని అందించనున్నట్లు పేర్కొన్నారు. చికిత్స పొందిన వ్యక్తులు తిరిగి సమాజంలో ఉత్పాదక శక్తిగా ఎదిగి, తమ కుటుంబాలకు అండగా నిలవాలని ఆమె ఆకాంక్షించారు. జిల్లాలోని ప్రజలందరూ ఈ సేవలను సద్వినియోగం చేసుకోవాలని, సంబంధిత అధికారులు గ్రామస్థాయిలో విస్తృత ప్రచారం నిర్వహించి అవగాహన కల్పించాలని సూచించారు.

సిద్దిపేటను మత్తు రహిత జిల్లాగా తీర్చిదిద్దడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సైకియాట్రిస్ట్ హెచ్ఓడీ శాంతి, హెచ్ఓడీ సురేష్ బాబు, వైద్యులు, పోలీస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మహాత్మా జ్యోతిబాపూలే జయంతి వేడుకలు

విగ్రహానికి పూలమాల వేసిన అదనపు కలెక్టర్



సిద్దిపేట, ఏప్రిల్ 11 (వుదయం ప్రతినిధి)

సామాజిక విప్లవకారుడు, అణగారిన వర్గాల ఆశాజ్యోతి మహాత్మా జ్యోతిబాపూలే జయంతి వేడుకలు సిద్దిపేట పట్టణంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పట్టణంలోని అంబేద్కర్ చౌక్ వద్ద ఉన్న జ్యోతిబాపూలే విగ్రహానికి జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) అబ్దుల్ హమీద్ పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.. సమాజంలోని అంటరానితనం, అవిద్య వంటి దురాచారాలపై పోరాడి, ముఖ్యంగా మహిళా విద్య కోసం కృషి చేసిన మహనీయుడు పూలే అని కొనియాడారు. ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, వివిధ సంఘాల నాయకులు మరియు పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.

# పూలే దంపతులకు భారతరత్న ఇవ్వాలి

- అట్టడుగు వర్గాల అభ్యున్నతి కోసం పూలే దంపతుల పోరాటం చిరస్మరణీయం
- ఎమ్మార్పీఎస్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ గుర్రాల శ్రీనివాస్ డిమాండ్

దుబ్బాక ఏప్రిల్ 11 (వుదయం ప్రతినిధి)



పూలే దంపతులకు భారతరత్న ఇవ్వాలని ఎమ్మార్పీఎస్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్, తిమ్మాపూర్ గ్రామ సర్పంచ్ గుర్రాల శ్రీనివాస్ డిమాండ్ చేశారు. శనివారం దుబ్బాక మండలం తిమ్మాపూర్ గ్రామంలో ముదిరాజ్ సంఘం గ్రామ శాఖ అధ్యక్షుడు జేరుపోతుల ప్రభాకర్ ఆధ్వర్యంలో జ్యోతిరావు పూలే జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మార్పీఎస్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ గుర్రాల శ్రీనివాస్ హాజరైన మాట్లాడారు. పూలే దంపతులు భారతదేశంలోనే కాక ప్రపంచ చరిత్రలో సామాజిక మార్పు కోసం కలిసి కృషి చేసిన అరుదైన జంటగా నిలిచారని ఆయన పేర్కొన్నారు. మహిళా విద్య, దళిత––శూద్రుల అభ్యున్నతి, వితంతువుల సంరక్షణ వంటి రంగాల్లో వారు చేసిన సేవలు అపారమని తెలిపారు. పుణెలో బాలికల విద్యకు శ్రీకారం చుట్టడం, దళితవాడల్లో పాఠశాలలు స్థాపించడం, వితంతువుల కోసం ఆశ్రయ కేంద్రాలు ప్రారంభించడం వంటి కార్యక్రమాలు వారి సేవలకు నిదర్శనమని వివరించారు. అలాగే సావిత్రిబాయి పూలే భారతదేశ తొలి మహిళా గురువుగా గుర్తింపు పొందారని గుర్తుచేశారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ వంటి మహనీయులపై పూలే దంపతుల ప్రభావం ఉందని తెలిపారు. మహారాష్ట్ర అసెంబ్లీ పూలే దంపతులకు భారతరత్న ఇవ్వాలని ఏకగ్రీవంగా తీర్మానం చేయడం చారిత్రాత్మకమని అన్నారు.

సమాజంలోని అట్టడుగు వర్గాల అభ్యున్నతి కోసం పూలే దంపతులు చేసిన పోరాటం చిరస్మరణీయమని, వారికి భారతరత్న ప్రదానం చేయడం ద్వారా సమానత్వం, సామాజిక న్యాయం పట్ల దేశం తన కట్టుబాటును చాటుకోవాలని గుర్రాల శ్రీనివాస్ డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బ్యాండ్ వాయిద్య కళాకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు జర నాగేందర్, శాలివాన సంఘం కార్యదర్శి రవి, గ్రామ ఉపసర్పంచ్ విజయ్ కుమార్, ప్రభాకర్, కనకయ్య, దేవస్వామి, బాబు, రాజశేఖర్, రవీందర్, శేఖర్, యాదగిరి బాలస్వామి, ఎల్లయ్య, స్వామి తదితరులు పాల్గొన్నారు.



# ఎంసీహెచ్ సెంటర్ లో కొనసాగుతున్న హెచ్ పి వి వ్యాక్సిన్

మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ప్రియాంక

గద్వాల ఏప్రిల్ 11 (వుదయం ప్రతినిధి)

ప్రతి రోజు హెచ్ పీవి వాక్సిన్ సిహెచ్సి, జిల్లా హాస్పిటల్స్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో అందుబాటులో ఉందని మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ప్రియాంక తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జోగులాంబ గద్వాల జిల్లా డిఎంహెచ్వో డాక్టర్ సంధ్యా కిరణ్మయి ఆదేశాల మేరకు, డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ సిద్ధప్ప ఆధ్వర్యంలో ప్రతి రోజు ఎంసీహెచ్ సెంటర్ లో హెచ్పివి వ్యాక్సిన్ వేస్తున్నారని ఈ అవకాశాన్ని 14 సంవత్సరాలు పూర్తయి 15 సంవత్సరంలో ఉన్నా బాల బాలికలందరు ఉపయోగించుకోవాలని, వచ్చేటప్పుడు ఆధార్ కార్డు తల్లిదండ్రులతో కన్సల్ట్ ఫామ్ తీసుకొని రావాల్సిందిగా ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోఆర్డినేటర్ శ్యామ్సుందర్, ఎం సి హెచ్ సూపర్వైజర్ సుబ్బలక్ష్మి, ఏఎన్ఎమ్ గ్రేస్, లక్ష్మి, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



# సర్పంచ్ మల్రెడ్డి కి మాజీ ఎమ్మెల్యే పట్నం పరామర్శ

వికారాబాద్ ఏప్రిల్ 11 (వుదయం ప్రతినిధి)అనారోగ్యం తో భాద పడుతూ హైద్రాబాద్ నిమ్స్ ఆసుపత్రి లో చికిత్స పొందుతున్న బొంరాస్ పేట్ మండలం దుప్చర్ల గ్రామ బారాస సర్పంచ్ మల్రెడ్డి ని కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని సర్పంచ్ ను అడిగి తెలుసుకున్నారు. నేనున్న దిగులు చెందొద్దని భరోసా కల్పించారు. సర్పంచ్ ఆరోగ్య పరిస్థితి పై ఆసుపత్రి వైద్యులని అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు. మాజీ ఎమ్మెల్యే వెంట మండల నాయకులు మహేందర్ రెడ్డి, నారాయణ రెడ్డి, రమణ రెడ్డి తదితరులున్నారు.

# ఆర్టిజన్ల సమ్మెకు సీఐటీయూ మద్దతు



సంగారెడ్డి వుదయం

విద్యుత్ సమస్యల పరిష్కారం కోసం ఆర్టిజన్లు చేపట్టిన సమ్మెకు సీఐటీయూ సంఘం మద్దతు ప్రకటించింది. శుక్రవారం విద్యుత్ శాఖ కార్యాలయం ఎదుట నిర్వహించిన జెండా సమ్మెలో సీఐటీయూ నాయకులు పాల్గొని సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి సాయిలు మాట్లాడుతూ, విద్యుత్ సమస్యలు పరిష్కారం అయ్యే వరకు పోరాటం కొనసాగించాలని పిలుపునిచ్చారు. సమ్మె ద్వారా విద్యుత్ శాఖ అధికారులపై ఒత్తిడి తీసుకువచ్చి ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలనే లక్ష్యంతో ఈ ఉద్యమాన్ని కొనసాగిస్తున్నట్లు తెలిపారు. ప్రజల సంక్షేమానికి విద్యుత్ సమస్యలు అడ్డంకి కాకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# ఎంపీ ని అవమానించడం అమానుషం బిజెపి జిల్లా అధ్యక్షుడు సత్య యాదవ్

నారాయణపేట ఏప్రిల్ 10(వుదయం ప్రతినిధి)



ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలకు ప్రోటోకాల్ పాటించకుండా ఒక మహిళా ఎంపీ డి కే అరుణ ను అవమానించడం అమానుషం అని నారాయణపేట జిల్లా బిజెపి అధ్యక్షుడు సత్య యాదవ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అమరిచింతలో అమృత్ పథకం నిధులతో జరిగే అభివృద్ధి కార్యక్రమా నికి రాష్ట్ర ప్రభుత్వం, మంత్రి వాకిటి శ్రీహరి ప్రోటోకాల్ పాటించక పోవడాన్ని తీవ్రంగాఖండిస్తున్నమన్నారు. ఈ ప్రాంత పార్లమెంట్ సభ్యురాలు గా నారాయణ పేట,ఆత్మకూరు, అమరచిం త, మక్తల్ మున్సిపాలిటీలకు ఎంపీ అమృత్ పథకం కింద నిధు లు మంజూరు చేయిం చడం జరిగిందన్నారు. ప్రోటోకాల్ కి విరుద్ధంగా మహిళా పార్లమెంట్ సభ్యురాలు డి కే అరుణమ్మ కు సమాచారం ఇవ్వకుండా స్థానిక మంత్రి వాకిటి శ్రీహరి శంకుస్థాపనలు చెయ్యడం సిగ్గు చేటు అని అన్నారు. ప్రతి అధికారిక కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులుగా మా ఎంపి అరుణమ్మను, బీజేపీ ప్రజాప్రతినిధులకు తప్పక ఆహ్వానం అందించా లనీ డిమాండ్ చేశారు. అలా కాకుండా ఎంపీ అరుణమ్మ ను అడ్డుకుంటామని ఎవరిని బెదిరిస్తున్నారనీ ప్రశ్నించారు.

ఎంపీ అనుక్షణం ఈప్రాంత అభివృద్ధి కోసం తపించే నాయకురాలనీ అన్నారు.

కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చే ప్రతి పథకం ప్రజలకు చేరవే యడం మా బాధ్యత దీనికి తగ్గట్టుగా ఈప్రాంతాలోని అన్ని గ్రామాలకు అరుణమ్మ వెళ్లడం జరుగుతుందన్నారు. ఇలాంటి మహిళా ఎంపీ అరుణమ్మను మీరు ప్రోటోకా ల్ పాటించకుండా అవమాని స్తున్నారనీ అన్నారు. అభివృ ద్దే లక్ష్యంగా పని చేసే వ్యక్తి అరుణమ్మ ను అవమానిస్తూ ఇచ్చిన హామీలు అమలును చేయలేక రాష్ట్రం ప్రభుత్వం గారడీలు చేస్తుందనీ విమ ర్శించారు. మరోసారి ఇలాంటి పరిస్థితి వస్తె ఎక్కడికక్కడ అడ్డుకుం టామని హెచ్చరించారు.

# అణగారిన వర్గాల హక్కుల కోసం పోరాడిన మహనీయుడు పూలే

*ఉమ్మడి కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు బస్వరాజ్ శంకర్*

కోహెడ ఏప్రిల్ 11( వుదయం ప్రతినిధి) సమాజ సంస్కర్త, విద్యా ప్రబోధకుడు మహాత్మా జ్యోతి రావు పూలే 199 వ, జయంతిని కోహెడ మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఉమ్మడి కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు బస్వారాజ్ శంకర్, పూలే చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సమాజంలో వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి పూలే చేసిన కృషి అమోఘమని అన్నారు. విద్య అందరికీ అందుబాటులో ఉండాలనే సంకల్పంతో ఆయన చేసిన పోరాటం ప్రతి ఒక్కరికీ ఆదర్శమని పేర్కొన్నారు. అణగారిన వర్గాల హక్కుల కోసం జీవితాంతం పోరాడిన మహనీయుడు పూలే అని, ఆయన ఆలోచనలు నేటి సమాజానికి ఎంతో అవసరమని తెలిపారు. యువత పూలే చూపిన మార్గంలో నడవాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో బీజెపి పార్టీ మాజీ మండల అధ్యక్షులు ఖమ్మం వెంకటేశం, మాజీ సర్పంచ్ దొమ్మట జగన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఎన్ఎస్ యూఐ హుస్నాబాద్ నియోజకవర్గ అధ్యక్షులు సన్నత్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర జాక్ కన్వీనర్ మంద మల్లేశం, వార్డు సభ్యులు గుగ్గిళ్ల శ్రీనివాస్,మాజీ ఎంపిటిసి తిప్పారాపు నాగరాజు, అంబేద్కర్ సంఘం మండల అధ్యక్షులు వేల్పుల జాన్ ,సామాజిక కార్యకర్త డాక్టర్



వేల్పుల జయ శంకర్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు అరె జగదీశ్, బందెల రాజమౌళి,జాతీయ బీసీ సంక్షేమ సంఘం గ్రామ అధ్యక్షులు వేముల శ్రీనివాస్ , చేరాల మనోహర్ ,సవనపల్లి అశోక్,యాదగిరి, అడ్వకెట్ జెరిపోతుల కిరణ్ కుమార్, కాయిత రామదాస్,బండ సుమన్ యాదవ్, మహేష్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# లింగుపల్లిలో జంతు పాదముద్రలు

- భయాందోళనలో రైతులు
- తోడేలు, నక్క జాతికి చెందిన పాదముద్రలు గా ఫారెస్ట్ అధికారులు గుర్తింపు
- ఊపిరి పీల్చుకున్న రైతులు



దుబ్బాక, వుదయం( ఏప్రిల్ 11)

వ్యవసాయ పొలం వద్ద వెళ్లే రైతులకు పెద్ద పెద్ద జంతు పాదముద్రలు కనిపించడంతో ఆందోళనకు గురయ్యారు. ఈ ఘటన సిద్దిపేట జిల్లా మిరుదొడ్డి మండలం లింగుపల్లిలో శనివారం తెల్లవారుజామున చోటు చేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం అదే గ్రామానికి చెందిన కిషన్ రోజు మాదిరిగానే ఉదయం తన వ్యవసాయ పొలానికి వెళ్ళాడు. పొలం వద్ద జంతు పాద ముద్రలు కనిపించడంతో పులి కావచ్చునని భయానికి గురై స్థానికులకు తెలియజేశాడు. వెంటనే గ్రామస్తులు అక్కడికి చేరుకొని పాదముద్రలను గమనించిన అటవీశాఖ అధికారులకు ఫోన్లో సమాచారం అందించారు. ఈ విషయం తెలుసుకున్న అటవీశాఖ అధికారులు సంఘటన స్థలానికి వెళ్లి జంతు పాదముద్రలను గమనించి తోడేలు, నక్క జాతికి చెందినదిగా గుర్తించి తేల్చి చెప్పారు. పులి పాద ముద్రలు కాదని, రైతులు ఎవరు కూడా ఆందోళన చెందాల్సిన అవసరం లేదని చెప్పడంతో రైతులు ఊపిరి పీల్చుకున్నారు.

# మహాత్మా జ్యోతిరావు పూలే జీవితం భవిష్యత్ తరాలకు ఆదర్శం

బ్లూ ఇండియా పార్టీ అధికార ప్రతినిధి భూంపల్లి మధు




దుబ్బాక ఏప్రిల్ 11 (వుదయం ప్రతినిధి) : సామాజిక విప్లవకారుడు మహాత్మా జ్యోతిరావు పూలే జీవితం భవిష్యత్ తరాలకు ఆదర్శమని బ్లూ ఇండియా పార్టీ అధికార ప్రతినిధి భూంపల్లి మధు అన్నారు.

మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా దుబ్బాక నియోజకవర్గ కేంద్రంలో పలువురితో కలిసి పూలే చిత్ర పటానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పూలే కేవలం ఒక వ్యక్తి కాదు, ఒక గొప్ప ఆలోచనా విధానమని పేర్కొన్నారు. అణగారిన వర్గాలకు, మహిళలకు విద్య అందని కాలంలో విద్య లేకపోతే జ్ఞానం, జ్ఞానం లేకపోతే ప్రగతి ఉండదనే గొంతెత్తిన మహనీయుడు పూలే అని తెలిపారు. ఆయన సతీమణి సావిత్రిబాయి పూలే గారిని విద్యావంతురాలిని చేసి, ఆమె ద్వారా సమాజానికి విద్యాదానం చేసిన గొప్ప సంస్కర్తగా నిలిచారని చెప్పారు. కుల వివక్షకు వ్యతిరేకంగా, మానవ హక్కుల కోసం పూలే చేసిన పోరాటం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని అన్నారు. ఆయన స్థాపించిన సత్యశోధక్ సమాజ్ నేటికీ సమాజానికి మార్గదర్శకంగా నిలుస్తుందని పేర్కొన్నారు. పూలే గారికి నిజమైన నివాళి ఆయన ఆశించిన సమానత్వ సమాజాన్ని నిర్మించడం ద్వారానే సాధ్యమని తెలిపారు. కార్యక్రమంలో బ్లూ ఇండియా పార్టీ నాయకులు, బిసి సమాజం ప్రతినిధులు ఆకుల శ్రీనివాస్, ఏల్లం, వెంకన్న, చెక్కపల్లి పద్మన్న, ఆకారం రాజు, శివ కమ్మర్ పల్లి, రావణ్, అనంత్, ప్రభాకర్, రాజు, యువకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## గుంటి కుటుంబ సభ్యులను ఓదార్చిన పెద్ది సుదర్శన్ రెడ్డి



**నర్సంపేట ,ఏప్రిల్ 11 ( ఉదయం ప్రతినిధి):**
నర్సంపేట మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ & మాజీ ఫ్లోర్ లీడర్ గుంటి కిషన్ తండ్రి గుంటి ఐలయ్య మృతి చెందిన విషయం తెలుసుకొని నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి వారి మృత దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించినారు. వారి మృతి పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్,
మాజీ ఎంపీపీ, క్లస్టర్ బాధ్యులు, కౌన్సిలర్స్,మాజీ కౌన్సిలర్స్, పట్టణ మైనార్టీ సెల్ అధ్యక్షులు, యువజన విభాగం ప్రధాన కార్యదర్శి, మహిళా విభాగం బాధ్యులు,పట్టణ పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ సంక్షేమ పథకాల ఆకర్షణకులైన బిఆర్ఎస్ పార్టీ నేతలు



**రాయపర్తి ఏప్రిల్ 11 వుదయం ప్రతినిధి:**
పాలకుర్తి మండల కేంద్రంలో రాజకీయంగా ప్రాధాన్యత పొందిన పరిణామం చోటుచేసుకుంది. రాయపర్తి మండలం మొరిపిరాల గ్రామానికి చెందిన సుమారు 40 మంది బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు తమ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీ సంక్షేమ పథకాలకు ఆకర్షణలై టీపీసీసీ ఉపాధ్యక్షురాలు హనుమండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో వారికి కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఝాన్సీ రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ప్రజల సంక్షేమం, అభివృద్ధికి కట్టుబడి పని చేస్తుందని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి, పేదల సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీ తీసుకుంటున్న నిర్ణయాలు ప్రజల్లో విశ్వాసాన్ని పెంచుతున్నాయని పేర్కొన్నారు. మొరిపిరాల గ్రామానికి చెందిన ఇంతమంది కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరడం పార్టీకి మరింత బలం చేకూరుస్తుందని ఆమె అన్నారు.కాంగ్రెస్ పార్టీలో చేరిన కార్యకర్తలు మాట్లాడుతూ, బిఆర్ఎస్ పార్టీలో తమకు సరైన ప్రాధాన్యంలభించకపోవడం,స్థానిక సమస్యలు పరిష్కరించడంలో నిర్లక్ష్యం వహించడంతో నిరాశ చెందామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ విధానాలు, నాయకత్వంపై నమ్మకంతోనే తాము ఈ నిర్ణయం తీసుకున్నామని చెప్పారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ పెద్దగోని నాగరాజు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కొత్తగా చేరిన వారికి పూర్తి సహకారం అందిస్తామని పార్టీ నాయకులు హామీ ఇచ్చారు.

## ఎంసిపిఐ(యు) ఆధ్వర్యంలో ఘనంగా మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి




**ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్**
**నర్సంపేట వుదయం ప్రతినిధి ఏప్రిల్ 11.**
మహాత్మ జ్యోతిరావు పూలే 200వ జయంతి సందర్భంగా ఎంసిపిఐ(యు) ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా పార్టీ నగర కార్యదర్శి మాలోత్ సాగర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ మాట్లాడుతూ సామాజిక అణచివేతకు వ్యతిరేకంగా పోరాడి దళితులకు మహిళలకు చదువు హక్కుగా ఉండాలని ఆచరణలో తన భార్యని మొదటి పంతులమ్మగా తీర్చిదిద్ది పాఠశాల నెలకొల్పి మహిళలకు దళితులకు చదువు నేర్పించిన గొప్ప సాంఘిక సంఘసంస్కర్త మహాత్మా జ్యోతిరావు పూలే అని జమీందారులకు వ్యతిరేకంగా రైతులను కూడగట్టి హక్కుల కోసం పోరాడిన గొప్ప సామాజిక విప్లవకారుడు పూలే అని మనుషుల మధ్య కుల మత ప్రాంత విభేదాలు లేకుండా సమాన హక్కులతో జీవించాలని పరితపించిన సామాజిక యోధుడు పూలే అని ఆయన త్యాగాలు ఆదర్శాలు నేటి తరాలకు ఎంతో అనుసరణీయమని పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో ఎంసిపిఐ(యు) కేంద్ర కమిటీ సభ్యులు గోనె కుమారస్వామి సింగతి సాంబయ్య రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కన్నం వెంకన్న జిల్లా నగర సహాయ కార్యదర్శులు నర్ర ప్రతాప్ సుంచు జగదీశ్వర్ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ముక్కెర రామస్వామి నగర నాయకులు ఐతమ్ నాగేష్ గణిపాక ఓదెలు ఏఐఎఫ్డిఎస్ రాష్ట్ర జిల్లా కార్యదర్శులు గద్దం నాగార్జున చుక్క ప్రశాంత్ జిల్లా నగర నాయకులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ టీచర్లకు 150 మందికి మొబైల్ ఫోన్లు పంపిణీ



**వర్ధన్నపేట ఏప్రిల్ 11 (వుదయం ప్రతినిధి):**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీ వ్యవస్థను బలోపేతం చేయాలనే ఉద్దేశంతో చేపట్టిన ప్రతిష్ఠాత్మక కార్యక్రమంలో భాగంగా వరంగల్ జిల్లా వర్ధన్నపేట పట్టణ కేంద్రంలోని ఎంఎంఆర్ గార్డెన్స్ నందు వర్ధన్నపేట నియోజకవర్గ పరిధిలోని వర్ధన్నపేట పట్టణ, వర్ధన్నపేట, పర్వతగిరి మండలాలకు చెందిన 150 మంది అంగన్వాడీ టీచర్లకు మొబైల్ ఫోన్లను వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, కేఆర్ నాగరాజు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ
పిల్లలకు పౌష్టికాహారం అందించడంతో పాటు ఆరోగ్యవంతమైన తెలంగాణ నిర్మాణంలో అంగన్వాడీ కేంద్రాల పాత్ర అత్యంత కీలకమని తెలిపారు. చిన్నారులకు అత్యధిక పోషక విలువలు కలిగిన బాలామృతం అందిస్తున్నట్లు చెప్పారు. మహిళా శిశు సంక్షేమం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నాయని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నారని, అంగన్వాడీ కేంద్రాల్లోనే ప్రీ స్కూల్స్ ఏర్పాటు చేసి చిన్నారులకు ఇంగ్లీష్ మీడియంలో బోధన అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని తెలిపారు. ప్రాథమిక పాఠశాలలకు అనుబంధంగా ప్రీ స్కూల్స్ నిర్వహించే విధంగా ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు వెల్లడించారు.అంగన్వాడీ వ్యవస్థను మరింత బలోపేతం చేసి చిన్నారులు, గర్భిణీలు, బాలింతలకు మెరుగైన సేవలు అందించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం పలు చర్యలు చేపడుతోందన్నారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా చిన్నారుల పోషణ, గర్భిణీలు మరియు బాలింతల ఆరోగ్య సంరక్షణలో అంగన్వాడీ సిబ్బంది కీలక పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. అంగన్వాడీ టీచర్లకు అందజేస్తున్న మొబైల్ ఫోన్ల ద్వారా పోషణ్ ట్రాకర్ యాప్ సహాయంతో పిల్లల ఆరోగ్య వివరాలు, పోషకాహార కార్యక్రమాల సమాచారాన్ని సులభంగా నమోదు చేసి పై అధికారులకు పంపే అవకాశం కలుగుతుందని చెప్పారు.ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా డి డబ్లూ ఓ, సిడిపిఓ, సూపర్వైజర్లు,అధికారులు,అంగన్వాడీ టీచర్లు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మ జ్యోతిరావు పూలే సేవలు చిరస్మణీయం

**పేదింటి ఆడబిడ్డలకు అండగా కల్యాణ లక్ష్మి వరం.. ఎమ్మెల్యే కె ఆర్ నాగరాజు**



**వర్ధన్నపేట వుదయం ప్రతినిధి:**
మహాత్మ జ్యోతిరావు పూలే గారి 199వ జయంతి పురస్కరించుకొని వరంగల్ జిల్లా వర్ధన్నపేట పట్టణ కేంద్రం నందు మహాత్మ జ్యోతిరావు పూలే చిత్రపటానికి వర్ధన్నపేట శాసనసభ్యులు కె ఆర్ నాగరాజు పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు గ మాట్లాడుతూసామాజిక సమానత్వం, విద్యా విస్తరణ మరియు అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం జీవితాంతం పోరాడిన మహనేత జ్యోతి రావు పూలే గారని వర్ధన్నపేట నియోజక వర్గ ఎమ్మెల్యే నాగరాజు గారు కొనియాడారు. సమాజంలో ఉన్న జాతి వివక్ష, అన్యాయం మరియు అసమానతలను తొలగించేందుకు మహాత్మ జ్యోతిరావు పూలే గారు చేసిన పోరాటం భారతదేశ సామాజిక చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిందని తెలిపారు. మహిళల విద్యకు ప్రాధాన్యం ఇచ్చి బాలికల కోసం మొదటి పాఠశాలను ప్రారంభించడం ద్వారా మహిళల సాధికారతకు పూలే గారు బాటలు వేసారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఆ కాలంలో సమాజంలో నెలకొన్న మూఢనమ్మకాలు, వివక్షతల పై ధైర్యంగా పోరాడి సమానత్వ సమాజ నిర్మాణానికి పునాది వేసిన గొప్ప సామాజిక సంస్కర్తగా ఆయన నిలిచారని అన్నారు. అణగారిన వర్గాలు, పేద ప్రజలు, రైతులు మరియు శ్రమజీవుల హక్కుల కోసం మహాత్మ జ్యోతిరావు పూలే గారు చేసిన కృషి తరతరాలకు స్ఫూర్తిదాయకమని ఎమ్మెల్యే చెప్పారు. విద్యే సమాజ మార్పుకు ప్రధాన ఆయుధమని నమ్మి ప్రజల్లో చైతన్యం కలిగించిన మహనుభావుడు పూలే గారని ఆయన కొనియాడారు. నేటి సమాజంలో కూడా పూలే గారి ఆలోచనలు ఎంతో ప్రాసంగికంగా ఉన్నాయని, సమానత్వం, సామాజిక న్యాయం మరియు విద్యా విస్తరణ ఆయన చూపిన మార్గంలోనే సాధ్యమవుతాయని ఎమ్మెల్యే అన్నారు. అనంతరం మండలానికి సంబంధించిన 38 మంది లబ్ధిదారులకు 38 4 408 విలువ గల కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను, ముఖ్యమంత్రి సహాయ నిధి 58 మందికి 14 11000 రూపాయల విలువైన చెక్కులను వర్ధన్నపేట శాసనసభ్యులు లబ్ధిదారులకు అందజేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకాల ద్వారా పేద కుటుంబాలకు ఆడబిడ్డలకు వివాహాలకు ఆర్థిక సాయం అందిస్తూ వారి కుటుంబాలకు భరోసా కల్పిస్తుంది అన్నారు. అనారోగ్యానికి గురైన ఆసుపత్రిలో శిక్ష పొందుతున్న నిరుపేదలకు ఆర్థిక ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ప్రభుత్వం అపర్ణ హస్తం అందిస్తుందని చెప్పారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు విషయంలో ఎవరికీ ఒక రూపాయి ఇవ్వాల్సిన అవసరం లేదని ఎవరైనా డబ్బులు తీసుకుంటే కఠిన చర్యలు తీసుకుంటామని పార్టీ నాయకులను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య, మున్సిపల్ చైర్ పర్సన్ పాలకుర్తి సారంగపాణి, వైస్ చైర్మన్ నేతావత్ శిభారాణి, మండల అధ్యక్షులు సత్యనారాయణ, బ్లాక్ అధ్యక్షులు అబ్బి రాజిరెడ్డి, మహిళా మండల అధ్యక్షురాలు మారుపట్ల అరుణ సాయికుమార్, జిల్లా నాయకులు పోసాల వెంకన్న, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు తుళ్ళ రవి తదితరులు పాల్గొన్నారు,

## ప్రజాపాలన బడి బాట కార్యక్రమంలో ఉత్సాహభరితంగా ప్రవేశాల ప్రచారం



**ధర్మసాగర్ ,ఏప్రిల్ 11 ( ఉదయం ప్రతినిధి):**
ప్రజాపాలన బడి బాట కార్యక్రమంలో ఉత్సాహభరితంగా ప్రవేశాల ప్రచారం ధర్మసాగర్ మేజర్ గ్రామపంచాయతీ పరిధిలో నిర్వహిస్తున్న ప్రజాపాలన బడి బాట కార్యక్రమంలో భాగంగా జెడ్పీహెచ్ఎస్ బాలుర ఉన్నత పాఠశాల, ధర్మసాగర్ ప్రవేశాల ప్రచారం జోరుగా సాగుతోంది. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ జ్యోతి ఎలియా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మరియు ఉపాధ్యాయుల సమక్షంలో ప్రవేశాల డ్రైవ్ పాంప్లెట్‌ను ఆవిష్కరించారు.
ఈ సందర్భంగా సర్పంచ్ శ్రీమతి జ్యోతి ఎలియా మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి కోసం సమాజం మొత్తం భాగస్వామ్యం కావాలని, ధర్మసాగర్ జెడ్పీహెచ్ఎస్ బాలుర పాఠశాలలో ప్రవేశాలు పెంచేందుకు తమ వంతు కృషి చేస్తామని తెలిపారు.తదనంతరం ఉపాధ్యాయులు ధర్మ ప్రకాశ్, కవితా దేవి, సురేష్, రాజమ్మ, రామ కృష్ణ, రమ్యశ్రీలు ధర్మసాగర్ బాలికల ప్రాథమిక పాఠశాల మరియు బాలుర ప్రాథమిక పాఠశాలను సందర్శించి అక్కడి సిబ్బందితో చర్చలు జరిపారు. విద్యార్థులకు ప్రవేశాల పాంప్లెట్లను పంపిణీ చేసి, 5వ తరగతి పూర్తి చేస్తున్న విద్యార్థులను జెడ్పీహెచ్ఎస్ బాలుర పాఠశాలలో చేరేందుకు ప్రోత్సహించారు.ఈ కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాలలపై ప్రజల్లో అవగాహన పెంపొందించడంతో పాటు, ప్రవేశాల సంఖ్యను గణనీయంగా పెంచే దిశగా సానుకూల వాతావరణం ఏర్పడింది.

## మృతదేహానికి శ్రద్ధాంజలి ఘటించిన మాజీ ఎంపీపీ వేములపల్లి.



**ఖానాపురం ఏప్రిల్ 11 (వుదయం ప్రతినిధి):**
మండల కేంద్రానికి చెందిన కామని రాజలింగం(90) అనారోగ్యంతో మృతి చెందగా మృతదేహాన్ని మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు సందర్శించి మృతదేహంపై పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించి మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దాసరి రమేష్, ఉప సర్పంచ్ ఉప్పు రాజు, వార్డు సభ్యుడు అజహర్, నాయకులు బోడ పూలునాయక్, వద్దే రాజశేఖర్, గంగాపురం రాజు, గంగాపురం అనిల్ పాల్గొన్నారు.

## బైక్ దొంగతనం నిందితుడు అరెస్ట్



**వుదయం, టేకుమట్ల:**
టేకుమట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో పోలీసులు నిర్వహించిన వాహన తనిఖీలలో బైక్ దొంగతనం కేసుకు సంబంధించి నిందితుడిని అరెస్ట్ చేశారు.పోలీసుల కథనం ప్రకారం, కృష్ణా జిల్లా చందూర్లపాడు గ్రామానికి చెందిన గుడిదే గోపి అలియాస్ తేజ (40) టేకుమట్ల గ్రామ శివారులోని పోచమ్మ గుడి వద్ద అనుమానాస్పదంగా తిరుగుతుండగా పోలీసులు గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. అనంతరం విచారణలో, నిందితుడు మేస్త్రి పనుల కోసం గర్మిళ్లపల్లి గ్రామానికి వచ్చి, మధ్యాహ్న సమయంలో ఎవరూ లేని సమయంలో నల్లబెల్లి రవీందర్ ఇంటి ముందు పార్క్ చేసిన హీరో హోండా గ్లామర్ బైక్‌ను దొంగతనం చేసినట్లు ఒప్పుకున్నాడు. బైక్ తాళం ట్యాంక్ కవర్‌లో ఉండటాన్ని గమనించి ఈ చర్యకు పాల్పడినట్లు తెలిపాడు. నిందితుడి వద్ద నుండి బైక్‌ను స్వాధీనం చేసుకొని సీజ్ చేసి, చట్టపరమైన చర్యలు తీసుకుని రిమాండ్‌కు తరలించినట్లు పోలీసులు తెలిపారు. ప్రజలు అప్రమత్తంగా ఉండి అపరిచితులను పనిలో పెట్టుకునే ముందు వారి పూర్తి వివరాలు తెలుసుకోవాలని, అనుమానాస్పద వ్యక్తులను గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు.

## టేకుమట్ల మండల ఉపసర్పంచ్ ల సంఘం ఎన్నిక



టేకుమట్ల ఉప సర్పంచ్‌ల సంఘం మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా రాఘవాపూర్ గ్రామ ఉప సర్పంచ్ ఈరవేణి అజయ్ ఎన్నికయ్యారు.
అధ్యక్షుడిగా మహమ్మద్ అఫ్జల్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా కుందనపల్లి ఉప సర్పంచ్ క్రాంతి, ఉపాధ్యక్షుడిగా గురీజాల మల్లహరావు, ప్రధాన కార్యదర్శిగా శాస్త్రల సమ్మయ్య, కోశాధికారిగా ఎలవేని రజిత, కార్యదర్శిగా అబ్బెంగుల రాజయ్య, అధికార ప్రతినిధిగా చేపూరి శాంత నియమితులయ్యారు.

## కొనుగోలు నిర్వహించి ఏర్పాట్లు చేయాలి

**జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్,**
**మహబూబాబాద్ జిల్లా ఏప్రిల్ 11 (వుదయం జిల్లా ప్రతినిధి):**
శనివారం కేసముద్రం మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీని కలెక్టర్ సందర్శించారు, మార్కెట్ కు వచ్చిన మొక్కజొన్నలను వెంట వెంటనే కొనుగోలు చేసి తరలించాలని, రైతుకు సంబంధించి వివరాలను మార్క్ఫెడ్ సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేసి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు,మార్కెట్లో అంతర్గత సిబ్బందిని హమాలీలను పెంచుకొని కాంటాలను చేసి లోడింగ్ చేయాలని, అవసరం ఉన్న చోట మక్కల కొనుగోళ్ల కేంద్రాలకు ప్రతిపాదనలు వెంటనే పంపాలని సూచించారు,కలెక్టర్ వెంట మార్కెట్ కమిటీ చైర్మన్ గంటా సంజీవరెడ్డి, వ్యవసాయ శాఖ అధికారిని సరిత, స్థానిక తహసిల్దార్ జి. వివేక్, ఎంపీడీవో, మార్కెట్ కమిటీ సెక్రటరీ మార్క్ హెడ్ సిబ్బంది పాల్గొన్నారు.

## మృతదేహానికి శ్రద్ధాంజలి

**వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శాఖమూరి.**



**ఖానాపురం ఏప్రిల్ 11 (వుదయం ప్రతినిధి):**
మండల కేంద్రానికి చెందిన కామని రాజలింగం (90) అనారోగ్యంతో మృతి చెందగా మృతదేహాన్ని నర్సంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శాఖమూరి హరిబాబు సందర్శించి మృతదేహంపై పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించి మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల మైనారిటీ సెల్ అధ్యక్షుడు ఎస్కె ముస్తఫా, వార్డు సభ్యులు వేములపలి వెంకటప్రసాదరావు, చలిగంటి మల్లికార్జున్, శాఖమూరి ముఖేష్ చౌదరి, ట్రాక్టర్ యూనియన్ అధ్యక్షుడు దేవినేని వేణుగోపాల్ రావు పాల్గొన్నారు.

## వరంగల్‌లో ఇంటర్ డిస్ట్రిక్ట్ టెన్నిస్ టోర్నీ ప్రారంభం



**వరంగల్ టౌన్, ఏప్రిల్ 11 (వుదయం ప్రతినిధి) :**
వరంగల్ జిల్లా టెన్నిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 2026' అంతర్ జిల్లాల టెన్నిస్ టోర్నమెంట్‌ను ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్యకరమైన సమాజం కోసం యువత క్రీడల్లో చురుగ్గా పాల్గొనాలని, క్రీడాకారులకు ప్రభుత్వం నుంచి పూర్తి సహకారం ఉంటుందని తెలిపారు. అధ్యక్షుడు గండ్ర సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ, టెన్నిస్ పట్ల ఆసక్తి పెరుగుతోందని, ఈ టోర్నీలో మొత్తం 90 జట్లు పాల్గొంటున్నాయని వెల్లడించారు. విద్యతో పాటు క్రీడలను తప్పనిసరి చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్గనైజింగ్ కమిటీ సభ్యులు ఏసీపీ నరసింహారావు, కన్నా రెడ్డి, బాబు రెడ్డి, డా. జయసింహ రెడ్డి, మురుగన్ తదితరులు పాల్గొన్నారు.

## ఔషధ నియంత్రణతోనే ప్రజారోగ్య రక్షణ

**– జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి**
**మత్తు పదార్థాల దుర్వినియోగంపై అవగాహన ర్యాలీ ప్రారంభం**
**నకిలీ మందుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచన**



**హనుమకొండ, ఏప్రిల్ 11 (వుదయం మంటపం):**
ప్రజల ఆరోగ్య రక్షణలో ఔషధ నియంత్రణ విభాగం పాత్ర కీలకమని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి పేర్కొన్నారు. శనివారం రోజున హనుమకొండ కలెక్టరేట్‌లోని ఐడీఓసీ భవనంలో ఔషధ నియంత్రణ పరిపాలన శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన 'ఔషధ నియంత్రణ అవగాహన దినోత్సవం' కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ముందుగా ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల నుండి కలెక్టరేట్ వరకు ఏర్పాటు చేసిన చైతన్య ర్యాలీని కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కీలక సూచనలు చేశారు. వైద్యుల సలహా తప్పనిసరి, సొంత వైద్యం ప్రమాదకరమని, డాక్టర్ ప్రిస్క్రిప్షన్ లేకుండా యాంటీ బయోటిక్స్ వాడటం వల్ల యాంటీ మైక్రోబియల్ రెసిస్టెన్స్ ముప్పు పొంచి ఉందని హెచ్చరించారు.నకిలీ మందులపై నిఘా, మందుల నాణ్యతను తనిఖీ చేసేందుకు ప్యాకింగ్‌పై ఉన్నలను స్కాన్ చేయాలని, అనుమానం ఉంటే టోల్ ఫ్రీ నంబర్ 1800 599 6969కు ఫిర్యాదు చేయాలని సూచించారు. మత్తు పదార్థాల నియంత్రణ: మత్తు పదార్థాల విక్రయాల సమాచారాన్ని 1908 నంబర్‌కు తెలియజేయాలని కోరారు.అనంతరం నిర్వహించిన సదస్సులో షెడ్యూల్ H, H1 ఔషధాల నియంత్రణ, లైసెన్స్ ధృవీకరణ వంటి అంశాలపై నిపుణులు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఔషధ పరిశీలకుడు కిరణ్ కుమార్, డీఎంహెచ్ఓ డాక్టర్ అప్పయ్య, ఈగల్ బృందం ప్రతినిధి రవీందర్, ఫార్మసిస్ట్‌లు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధిపై సమీక్ష సమావేశం



**నర్సంపేట వుదయం ప్రతినిధి ఏప్రిల్ 11.**
నర్సంపేట ప్రభుత్వ సాధారణ ఆసుపత్రి అభివృద్ధి సొసైటీ కమిటీ సమావేశం శనివారం ఆసుపత్రి ప్రాంగణంలో నిర్వహించబడింది. ఈ సమావేశానికి ఎంపీ బలరాం నాయక్, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి, వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్. నాగరాజు, జిల్లా కలెక్టర్ డా. సత్య శారద హాజరై ఆసుపత్రి అభివృద్ధిపై సమగ్ర సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవలు, సౌకర్యాల విస్తరణ, అవసరమైన మౌలిక వసతులపై చర్చించారు. రోగులకు మెరుగైన వైద్యం అందించేందుకు అవసరమైన చర్యలను వెంటనే చేపట్టాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. కిషన్, ప్రిన్సిపాల్ డా. ప్రవీణ్‌తో పాటు వివిధ విభాగాల వైద్యులు పాల్గొని తమ అభిప్రాయాలు, సూచనలు వెల్లడించారు. ఆసుపత్రి సేవలను మరింత మెరుగుపరచేందుకు సమన్వయంతో పనిచేయాలని ప్రజాప్రతినిధులు, అధికారులు పిలుపునిచ్చారు.

## మండల కాంగ్రెస్ అధ్యక్షుడిగా చరణ్ సింగ్



**నియామక పత్రం అందజేసిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి**
**నల్లబెల్లి, ఏప్రిల్ 11(వుదయం):**
నల్లబెల్లి మండల కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షుడిగా మలోత్ చరణ్ సింగ్ నియమితులయ్యారు. శనివారం మండల కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి ఆయనకు నియామక పత్రాన్ని అందజేసి, శుభాకాంక్షలు తెలిపారు. చరణ్ సింగ్ గత కొంతకాలంగా పార్టీ బలోపేతానికి, సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటున్న తీరును గుర్తించి ఈ బాధ్యతలు అప్పగించినట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు.
ఈ సందర్భంగా చరణ్ సింగ్ మాట్లాడుతూ. తనపై నమ్మకంతో మండల అధ్యక్షుడిగా అవకాశం కల్పించిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ, ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడుతూ పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని ఆయన స్పష్టం చేశారు. మండల అభివృద్ధిలో తనవంతు పాత్ర పోషిస్తానని ధీమా వ్యక్తం చేశారు. చరణ్ సింగ్ నియామకం పట్ల మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు.
నిబద్ధత గల యువ నాయకుడికి బాధ్యతలు అప్పగించడం వల్ల పార్టీలో కొత్త ఉత్సాహం వస్తుందని వారు అభిప్రాయపడ్డారు. కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ ముఖ్య నాయకులు, అనుబంధ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## చలివేంద్రాన్ని ప్రారంభించిన చైర్మన్ పావుశెట్టి సునీల్.

**పరకాల ఏప్రిల్ 11 (వుదయం ప్రతినిధి):**



పరకాల పట్టణంలోని పాత మున్సిపాలిటీ కార్యాలయం సమీపంలో, స్వర్గీయ శ్రీమతి దిండిగాల విజయ స్మారకార్థంగా వేసవి కాలంలో ప్రజలకు తాగునీరు అందించేందుకు చలివేంద్రం ఏర్పాటు చేయబడింది. ఈ సేవా కార్యక్రమాన్ని ఆమె భర్త దిండిగాల ఐలయ్య మరియు కుమారుడు దిండిగాల సతీష్ నిర్వహించారు.ఈ చలివేంద్రాన్ని పరకాల మున్సిపల్ చైర్మన్ పావుశెట్టి సునీల్ ప్రారంభించగా, ఈ సందర్భంగా ఎర్రబెల్లి భాస్కర్ రెడ్డి పాల్గొని నిర్వాహకులను అభినందించారు. కార్యక్రమంలో మెర్గు శ్రీనివాస్ (అడ్వకేట్ , పరకాల కోర్టు), కౌన్సిలర్లు కొయ్యడ శ్రీనివాస్, సుధమల్ల రమేష్, పలకుర్తి శ్రీను, దశరథం, పసుల రమేష్, గూడెల్లి సదానందం , గూడెల్లి రంజిత్ , మండా నాగరాజు మరియు వార్డు ప్రెసిడెంట్ సుధమల్ల రమేష్ పాల్గొన్నారు.

## హిందూ సమ్మేళన విశిష్టతను తెలియపరుస్తూ నగర సంకీర్తన



**పరకాల ఏప్రిల్ 11 (వుదయం ప్రతినిధి):**
హిందూ సమ్మేళన జాగరణ సమితి ఆధ్వర్యంలో మన పరకాల లో ఉన్నటువంటి ప్రముఖ దేవస్థానం దక్షిణ ముఖ ఆంజనేయ స్వామి దేవాలయం నుండి పరకాల పురవీధులలో సమితి సభ్యులు మరియు సాయిబాబా భక్తులు ఆంజనేయ స్వామి భక్తులు అందరూ కలిసి నగర సంకీర్తన చేసినారు హిందూ సమ్మేళనాన్ని విజయవంతం చేయడానికి కార్యక్రమంలో భాగంగా శనివారం రోజున పరకాల పురవీధులలో నగర సంకీర్తన కార్యక్రమాన్ని ఎంతో భక్తిశ్రద్ధలతో అందరు కలిసి విజయవంతం చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో సమితి అధ్యక్షులు కొలువురి రాజేశ్వరరావు సహా అధ్యక్షులు మాడుగుల పాపి రెడ్డి వెన్నంపల్లి పాపన్న నాగూర్ల రాజేశ్వరరావు లింగన్న ప్రముఖ అర్చకులు రాము శర్మ ఎర్ర లక్ష్మణ్ మరియు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసినారు ఈ నగర సంకీర్తన ద్వారా మనము ఈనెల 28 తేదీ రోజున ఏర్పాటు చేసుకున్నటువంటి హిందూ సమ్మేళనాన్ని విజయవంతం చేయడానికి ప్రజలను సంఘటితపరుస్తూ హిందూ సమ్మేళనం యొక్క విశిష్టతను ప్రజలకు తెలియజేయడానికి ఏర్పాటు చేసుకున్న కార్యచరణలో ఒక భాగంగా నగర సంకీర్తన కార్యక్రమం చేయడం జరిగినది హిందూ సమ్మేళనాన్ని ఆత్మీయ హిందూ బంధువులు అందరూ కలిసి కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరని హిందూ సమ్మేళన జాగరణ సమితి జరిగినది ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి భక్తునికి సమితి తరపున కృతజ్ఞతలు తెలిపారు.

## వ్యసన విముక్తి కేంద్రం పరిశీలన బాధితులకు మార్గదర్శక కౌన్సెలింగ్

**హనుమకొండ, ఏప్రిల్ 11 (వుదయం ప్రతినిధి) :**
ప్రజా పాలనప్రగతి ప్రణాళికలో భాగంగా శనివారం ఎంజీఎం ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన వ్యసన విముక్తి కేంద్రాన్ని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్, హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి, వరంగల్ జిల్లా కలెక్టర్ డా. సత్యశారద, సంయుక్తంగా పరిశీలించారు.
ఈసందర్భంగాకేంద్రంలో అందిస్తున్న వైద్య సేవలు, పునరావాస కార్యక్రమాలు, రోగులకు కల్పిస్తున్న సౌకర్యాలపై అధికారులతో సమీక్షించారు. వ్యసనాల నుంచి బయటపడేందుకు బాధితులకు అవసరమైన మానసిక ధైర్యం కల్పించేందుకు కౌన్సెలింగ్ నిర్వహిస్తూ, ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అలవరుచుకోవాలని పోలీస్ కమిషనర్ సూచించారు.
అలాగే, వ్యసన విముక్తి కేంద్ర సేవలను మరింత మెరుగుపరచి, బాధితులకు సమగ్ర సహాయం అందేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు..
ఈ కార్యక్రమంలో ఎంజీఎం ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. హరిచంద్ర రెడ్డి, హనుమకొండ జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. అప్పయ్య, కె ఎం సి ప్రిన్సిపాల్ డా. సంధ్యారాణి, మానసిక వైద్య నిపుణులు డా. మురళీకృష్ణ, డా. అశ్విన్, ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## పూల వ్యాపారులకు ప్రభుత్వం ఆర్థిక సహకారం అందించాలి

**– సిపిఐఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.బి. నర్సారెడ్డి**
**భద్రాచలం, ఏప్రిల్ 11 (వుదయం ప్రతినిధి):**
భద్రాచలం పట్టణంలో పూల వ్యాపారం చేసుకుంటూ జీవనం సాగిస్తున్న కుటుంబాలను ప్రభుత్వం ప్రత్యేకంగా ఆదుకోవాలని సిపిఐఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.బి. నర్సారెడ్డి డిమాండ్ చేశారు. పట్టణంలోని బండారు చంద్రరావు భవన్‌లో శుక్రవారం నిర్వహించిన పూల వర్తక సంఘం జనరల్ బాడీ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో సుమారు 100కు పైగా కుటుంబాలు పూల వ్యాపారంపై ఆధారపడి జీవిస్తున్నాయని తెలిపారు.
పూలు నిల్వ ఉంచే అవకాశం లేకపోవడం వల్ల వ్యాపారులు ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ఈ విషయాన్ని ప్రభుత్వం గుర్తించి తక్షణమే సహాయక చర్యలు చేపట్టాలని కోరారు. ప్రతి పూల వ్యాపారికి ఎటువంటి షూరిటీ అవసరం లేకుండా రెండు లక్షల రూపాయల రుణాలను మంజూరు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే పూల నిల్వ కోసం కోల్డ్ స్టోరేజ్ సౌకర్యాలు కల్పించాలని, వ్యాపారుల ఆదాయ భద్రత కోసం ప్రత్యేక పథకాలు రూపొందించాలని సూచించారు.కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షులు నాగేశ్వరరావు, కార్యదర్శి ఖలీల్, ఖజాంచీ రమాదేవి, సభ్యులు రంగారావు, కృష్ణ, కామేశ్వర రావు, సత్తిబాబు, సాయిబాబు, స్వరూప, నాగమణి, ఆంజనేయులు, ఎలీసమ్మ తదితరులు పాల్గొన్నారు. సమావేశం చివరలో పూల వ్యాపారుల సమస్యలపై తీర్మానం ఆమోదించి ప్రభుత్వానికి వినతిపత్రం సమర్పించాలని నిర్ణయించారు.పూల వ్యాపారుల సంక్షేమం కోసం ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా సమావేశంలో వ్యాపారులు కోరారు.